# తరిగిపోనివి... తిరిగిరానివి

## ఏప్రిల్ 20 తరువాయి

**ప్లాస్టిక్స్**

**థర్మోస్ ప్లాస్టిక్స్**
- ఇవి వేడి చేస్తే కరిగి ఆకారాన్ని మార్చుకుంటాయి
- రీసైక్లింగ్ చేయవచ్చు.
- ఇవి ప్రకృతి నేస్తాలు
- వీటి నిర్మాణం రేఖీయ నిర్మాణం

**థర్మోసెట్టింగ్ ప్లాస్టిక్స్**
- ఇవి వేడి చేస్తే కరగవు. ఆకారాన్ని మార్చుకోవు. వీటిని రీసైక్లింగ్ చేయలేం.
- ఇవి ప్రకృతి నేస్తాలు కావు.
- వీటిని నిర్మాణం అడ్డంగా ఉండే నిర్మాణం
- ఉదాహరణలు- బేక్‌లైట్, మెలమైన్ వంటివి
- బేక్‌లైట్‌ను విద్యుత్ స్విచ్‌లు, ప్లగ్స్, వంట పాత్రల పిడులు తయారుచేయడానికి ఉపయోగిస్తారు.
- మెలనిన్‌ని కూలర్స్, కంప్యూటర్స్, టీవీ డోమ్స్, మౌస్ తయారీలో, అగ్నిమాపక సిబ్బంది ధరించే దుస్తుల తయారీ

**టెఫ్లాన్ –** నాన్‌స్టిక్ ప్యాన్ తయారీలో ఉపయోగిస్తారు
- 1988లో అంతర్జాతీయ రీసైక్లింగ్ సంస్థవారు, రీసైక్లింగ్ చిహ్నాన్ని సూచించి వాటికి కోడ్స్ సూచించారు
- PET - PolyEthylene Terepthalene
- HOPE - High Density Polyethylene
- PVC - PolyVinyl Chloride
- LDPE - Low Density Polyethlylene
- PP - Polypropylene
- PS - Polysterylin
- Others
- 3, 4 రీసైక్లింగ్ చిహ్నాలను రీసైకిల్ చేయలేం.
- పీవీసీలో వాటర్ పైపులు, కరెంట్ పైప్‌లు ఉంటాయి
- ఎల్‌డీపీఈలో పాలిథిన్ కవర్‌లు, వాటర్ ప్యాకెట్స్, మిల్క్ ప్యాకెట్స్

**5ఆర్ ప్రిన్సిపల్**

5R
R– Reduce (తగ్గించడం)
R– Reuse (తిరిగివాడటం)
R– Recycle (కొత్తవస్తువును తయారుచేయడం)
R– Recover (తిరిగిపొందడం – ప్రధానమైనది)
R– Refuse (తిరస్కరించడం)

**జీవవిచ్ఛిన్న పదార్థాలు**
- ఏ పదార్థాలైతే భూమిలో కలిసి విచ్ఛిన్నమవుతాయో అవి జీవ విచ్ఛిన్న పదార్థాలు
- ఉదా. జూట్, ఆకు కూరలు, పండ్లు, పేపర్ వంటివి.
- విచ్ఛిన్నం కాని పదార్థాలు
- ఏ పదార్థాలైతే భూమిలో విచ్ఛిన్నం కావో ఆ పదార్థాలను జీవ విచ్ఛిన్నం కాని పదార్థాలు అంటారు

ఉదా. లోహాలు, ప్లాస్టిక్స్ వంటివి

### పదార్థాలను వేరు చేయడం

**1. చేతితో ఏరివేయడం**
- రంగు పరిమాణంలో తేడా ఉంటే చేతితో ఏరివేసే పద్ధతిని ఉపయోగిస్తారు.

ఉదా. బియ్యంలో రాళ్లు, పప్పులో రాళ్లు,

**2. జల్లించడం**



- పరిమాణంలో తేడా అంటే చిన్నవి, పెద్దవి వేరు చేయడం

**ఉదా.** బియ్యంలో నూకలు, పిండిలో నూకలు, ఇసుకలో రాళ్లు

**3. తూర్పార పట్టు**
- తేలికైనవి, బరువైనవి

**ఉదా:** రైతులు ధాన్యాన్ని వేరుచేయడం/శుభ్రం చేయడం
- గురుత్వాకర్షణ బల ప్రభావం వల్ల పదార్థాలను శుభ్రపరచడం

**4. వడపోత, తేర్చడం**
- ద్రవంలో కరగని మలినాలను వేరు చేయడం

**ఉదా:** మురికి నీటిని వేరు చేయడం, టీ, డికాక్షన్ నుంచి టీ వేరు చేయడం

**5. స్ఫటికీకరణం :** ద్రవంలో కరిగిన ఘన పదార్థం

**ఉదా:** సముద్రపు నీటి నుంచి ఉప్పును వేరు చేయడం చక్కెర ద్రావణం నుంచి చక్కెర వేరు చేయడం

**6. స్వేదనం – అంశిక స్వేదనం**
- మిశ్రమంలో అనుఘటకాల బాష్పీభవన స్థానాల మధ్య వ్యత్యాసం
- 25 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటే స్వేదనం, తక్కువగా ఉంటే అంశిక స్వేదనాన్ని ఉపయోగిస్తారు.

**ఉదా :** నీరు, ఎసిటోన్ బాయిలింగ్ పాయింట్‌లను వేరు చేయడానికి సాధారణ స్వేదనాన్ని ఉపయోగిస్తాం.
- ద్రవ అనుఘటకాలను వేరు చేయడానికి అంశిక స్వేదనాన్ని ఉపయోగిస్తాం.

7. Chromatography : **రంగులను వేరు చేయడం**

**ఉదా :** ఆకు రసం నుంచి, పుష్పాల రసం నుంచి, సిరా నుంచి రంగులను వేరు చేయడం

**8. ఉత్పతనం :** ఘనపదార్థం నేరుగా వాయు పదార్థంగా మారే ప్రక్రియ

**ఉదా :** కర్పూరం, నాప్తలీన్ బాల్స్, అమ్మోనియం క్లోరైడ్, అయోడిన్
- కర్పూర వృక్షం శాస్త్రీయ నామం – సిన్నమోనం కాంఫోరా
- దీని బెరడు భాగం నుంచి స్వేదన ప్రక్రియలో కర్పూరాన్ని తయారుచేస్తారు.

**ఉదా :** ఉప్పు + కర్పూరం
ఉప్పు + నాప్తలిన్
NH4Cl + Nacl
Iodine + sand
- పైవన్నీ సబ్లిమేషన్ ప్రక్రియకు ఉదాహరణలు

**9. వేర్పాటు గరాటు (సెపరేటింగ్ ఫెన్నెల్)**
- అమిశ్రమ ద్రావణంలోను, సాంద్రతలో డిఫరెన్సెస్ ఇన్ డెన్సిటీస్

ఉదా. నీరు + నూనె
నీరు+పెట్రోల్
నీరు+కిరోసిన్

**10. అపకేంద్ర పద్ధతి – సెంట్రిఫ్యూగల్ పద్ధతి**
- భారవంతమైన, భారరహిత పదార్థాలను వేరు చేయడం
- ఉదా. పాల నుంచి వెన్నను వేరు చేయడం
- మొలాసిస్ నుంచి చక్కెర వేరు చేయడం
- తేనె తుట్ట నుంచి తేనె వేరు చేయడం మొదలైనవి.

### నేల బొగ్గు - పెట్రోలియం

- పదార్థం గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని పదార్థ శాస్త్రం అంటారు.
- బంకమట్టి ఏర్పడటానికి కారణం కాలనైట్ అనే ఖనిజం నీటిలో కలవడం
- శిలాజ ఇంధనాలు – మూడు రూపాలు (జంతువులు, జీవుల నుంచి తయారయ్యేవి)

ఘన – నేలబొగ్గు
ద్రవ – పెట్రోలియం
వాయు – సహజవాయువు
- పెట్రోలియం – పెట్రోలియం అనే ఆంగ్లభాషా పదం పెట్రో, ఒలియం అనే గ్రీకు భాషా పదాల నుంచి వచ్చింది.
- పెట్రో అంటే రాయి, ఒలియం అంటే నూనె కాబట్టి పెట్రోలియాన్ని రాతి నూనె అంటారు.
- భూమిలో వెలికి తీసే పెట్రోలియాన్ని నల్లబంగారం అంటారు
- వ్యాపార ప్రాముఖ్యత వల్ల పెట్రోలియంను ద్రవ బంగారం అంటారు
- పెట్రోలియం ఘన పరిమాణాన్ని బ్యారెల్స్‌లో కొలుస్తారు.

1 బ్యారెల్ = 159 లీ.
- 1859 నుంచి 1969 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా 227 మిలియన్ బ్యారెల్స్ పెట్రోలియంను వెలికి తీశారు.
- 1859 నుంచి 1956 అంటే మొదటి 100 సం. కాలంలో 50 శాతం, 1959 నుంచి 1969 అంటే 10 సం. కాలంలో మిగిలిన 50 శాతాన్ని వెలికి తీశారు.
- ఈ విధంగా వినియోగిస్తుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు నిక్షేపాల్లో త్వరలో సగభాగం పూర్తవుతుంది.
- పెట్రోలియం ఒక సంక్లిష్ట పదార్థం
- దీనిలోని అనుఘటకాలను వేరు చేసే పద్ధతి – అంశిక స్వేదన పద్ధతి
- ఇది భాష్పీభవన స్థానాల ఆధారంగా జరుగుతుంది.
- 40 డిగ్రీల కంటే తక్కువగా ఉండేవి – వాయు ఇంధనాలు, ఎల్పీజీ, కృత్రిమ ఎరువులు, కృత్రిమ రబ్బరు
- 70 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి – రసాయనాలు, షూ పాలిష్, గడియారం విడి భాగం శుభ్రపరిచే ద్రవం
- 120 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి –పెట్రోలియం
- 170 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి – కిరోసిన్
- 270 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి – డీజిల్
- 400 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి – కందెనలు
- 600 డిగ్రీలకంటే తక్కువగా ఉండేవి – పరిశ్రమల్లో వాడే ఇంధనం
- పెట్రోలియం అంశిక స్వేదనంలో ఏర్పడే అవక్షేప పదార్థం – ఆస్ఫాల్ట్
- దీన్ని ఉపయోగించి పెయింట్స్, తారు, ఫారాఫిన్ మైనాన్ని తయారు చేస్తారు.
- ఫారాఫిన్ మైనాన్ని ఉపయోగించి గ్రీజు, వ్యాసలిన్, ఆయింట్‌మెంట్స్, అగ్గిపుల్లలు, టిష్యూ పేపర్స్ వంటివి తయారు చేస్తారు.
- ప్రస్తుత కాలంలో రోడ్లు వేయడానికి బిట్యుమినస్ అనే పెట్రో రసాయన ఉత్పన్నాన్ని ఉపయోగిస్తారు.
- పెట్రోల్‌ను విమానాల్లో, కార్లలో ఇంధనంగా ఉపయోగిస్తారు.
- కిరోసిన్ జెట్ విమానాల్లో ఇంధనంగా, లాంతరు, పొయ్యిల్లో ఉపయోగిస్తారు
- క్రీ.పూ. 4000 సం.ల క్రితం బాబిలోనియాలో ఆస్ఫాల్ట్‌ను ఉపయోగించి గోడలు, గోపురాలు నిర్మించారు.
- చైనాలో పెట్రోలియం కోసం లోతైన బావులు తవ్వినట్లుగా ప్రాచీన చైనా గ్రంథాలు చెబుతున్నాయి.

**నేల బొగ్గు –** ఇది ఘనరూప శిలాజ ఇంధనం
- శిలాజ ఇంధనాలన్నీ తరిగిపోయే శక్తివనరులు
- చెట్లు, వృక్ష అవశేషాలు నేల బొగ్గుగా రూపాంతరం చెందే విధానాన్ని కార్బోనైజేషన్ అంటారు
- నేల బొగ్గులో ఉండే ముఖ్యమైన మూలకం – కార్బన్
- వ్యాపార ప్రాముఖ్యత వల్ల నేలబొగ్గును నల్లబంగారం అంటారు
- కార్బన్ శాతం ఆధారంగా నేల బొగ్గు 3 రకాలు

1. ఆంత్రసైట్ – 96 శాతం – మేలిమైన, పురాతన బొగ్గు రకం
2. బిట్యుమినస్ – 68 శాతం – మధ్యస్థ బొగ్గురకం
3. లిగ్నైట్ – 38 శాతం – చవకైన బొగ్గురకం

- బిట్యుమినస్‌ను శుద్ధి చేసినప్పుడు కోక్(coke), కోల్‌తార్, కోల్‌గ్యాస్ ఏర్పడతాయి

**కోక్ –** ఇది దృఢమైన సచ్ఛిద్ర పదార్థం
- నాణ్యమైన బొగ్గు
- దీన్ని స్టీల్, లోహసంగ్రహణలో ఉపయోగిస్తారు.
- కోల్‌తార్ – ఇది నల్లని, చిక్కని , దుర్వాసన కలిగి ఉండే ద్రవం
- దీనిలో 200కు పైగా పదార్థాలు ఉన్నాయి
- దీన్ని ఉపయోగించి ఔషధాలు, పెయింట్స్, పరిమళ ద్రవ్యాలు, అగరు బత్తీలు, ఇంటిపైకప్పునకు ఉపయోగించే అట్టలు, నాఫ్తలిన్‌ను తయారు చేస్తారు.
- కోల్ గ్యాస్ – వీధి దీపాలు వెలిగించడానికి మొదటిసారి 1810లో లండన్‌లోని 1820లో న్యూయార్క్‌లోను కోల్‌గ్యాస్‌ను ఉపయోగించారు.
- ప్రస్తుతం కోల్‌గ్యాస్‌ను కాంతిజనకం కంటే, ఉష్ణజనకంగా ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
- ప్రపంచంలో మొదటిసారి చమురుబావిని 1859లో అమెరికాలోని పెన్సిల్వేనియాలో తవ్వారు. తర్వాత 8 సం.లకు 1867లో అసోంలోని మకుమ్‌లో చమురు బావిని గుర్తించారు.
- పెట్రోలియం అంశిక స్వేదన ప్రక్రియలో పైభాగంలో సహజవాయువులు ఏర్పడతాయి.
- ఎల్పీజీ, సీఎన్‌జీ సహజవాయువులకు ఉదాహరణలు

1. ఎల్పీజీ – లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్. దీన్ని వంటగ్యాస్‌గా ఉపయోగిస్తారు. దీనిలో ఉండే ముఖ్యమైన అనుఘటకం – బ్యూటేన్
2. సీఎన్‌జీ – కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్. దీన్ని వాహనాల్లో ఇంధనంగా ఉపయోగిస్తారు. దీనిలో ఉండే ముఖ్యమైన అనుఘటకం – మీథేన్

- పెట్రోలియం సహజవాయువుకు సంబంధించి అంశాలు ఓఎన్‌జీసీ ఆధీనంలో ఉంటాయి. ఓఎన్‌జీసీ – ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ వారి సర్వే ప్రకారం అసోం, త్రిపుర, ముంబయి, క్రిష్ణ, గోదావరి బేసిన్, రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు.
- బయో డీజిల్– ఇది సంప్రదాయేతర శక్తివనరు. దీన్ని మొక్కల రసాలు, జంతువుల కొవ్వుల నుంచి తయారు చేస్తారు. ఇది విషపూరితం, కాలుష్యరహితం, బయోడీజిల్‌ను తయారుచేయడానికి ఉపయోగించే మొక్కలు – జట్రోఫా

సురేష్
కెమిస్ట్రీ ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్

**ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం**

**కెమిస్ట్రీ**

## విద్య, ఉద్యోగ సమాచారం

### క్యాబినెట్ సెక్రటేరియట్‌లో...

**భారత ప్రభుత్వానికి చెందిన క్యాబినెట్ సెక్రటేరియట్‌లో కింది ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ (టెక్నికల్)
- **విభాగాలు:** సీఎస్ఈ/ఐటీ, డేటా సైన్స్/ఏఐ, ఈసీఈ, జియోమ్యాటిక్స్ ఇంజినీరింగ్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 25
- **వెబ్‌సైట్:** https://cabsec.gov.in

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్- నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **విభాగాలు:** జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, స్టోర్ అండ్ పర్చేజ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 26
- **వెబ్‌సైట్:** www.ngri.res.in

### నిట్‌లో.....

**భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** ఎంటెక్, ఎంప్లాన్, ఎంబీఏ, ఎమ్మెస్సీ, ఎమ్మెస్సీ
- **నోట్:** స్పాన్సర్డ్, సెల్ఫ్-ఫైనాన్స్‌డ్, పార్ట్‌టైం కేటగిరీలో ఈ కోర్సులు చేయవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మే 2
- **వెబ్‌సైట్:** www.manit.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- ఆర్.ఆర్.బి : రసాయన శాస్త్రం, భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# బౌద్ధ రచనల ప్రకారం అశోకుని తల్లి పేరు?

**ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం**

**భారతదేశ చరిత్ర**

## నిన్నటి తరువాయి

178. క్రీ.పూ 6వ శతాబ్దంలో ఉత్తర పథంలో వర్ధిల్లిన గణ రాజ్యాధినేతను ఏ పేరుతో సంబోధించేవారు?
1. సార్వభౌమ 2. రాజకుమార
3. చక్రవర్తి 4. రాజా

179. క్రీ.పూ 6వ శతాబ్దంలో స్థానిక పరిపాలనలో కీలక పాత్ర పోషించిన ''భాగదుఘ'' గ్రామ భోజక'' అనే ఉద్యోగుల ముఖ్య విధి?
1. పన్నుల వసూలు
2. శిక్షలు అమలు చేయడం
3. విదేశీ వ్యవహారాలు
4. అకౌంట్లు పరిశీలించడం

180. క్రీ.పూ 6వ శతాబ్దానికి చెందిన ఓడరేవులు?
1. శ్రావస్తి–వత్స
2. భరుకచ్ఛం–సోపార
3. భరుకచ్ఛం–మిథిల
4. భరుకచ్ఛం– అవంతి

181. కింది నదుల్లో ఒక దానితో ''మగధ'' రాజ్యానికి సంబంధం లేదు?
1. గంగా 2. సోన్
3. గండక్ 3. రావి

182. ప్రద్యోత వంశాన్ని స్థాపించినవాడు?
1. జీవకుడు 2. ప్రవరసేనుడు
3. అమృతవీరుడు 4. పులికుడు

183. బింబిసారుని ఆస్థాన వైద్యుడు?
1. జీవపుత్రుడు 2. జీవకుడు
3. జీవదాత్రుడు 4. మధనుడు

184. బింబిసారుని రాజధాని పేరు?
1. గిరివ్రజం 2. పావాపురి
3. కోసల 4. మత్స

185. కింది వంశాల్లో ఒకదానితో హర్యాంక వంశ స్థాపకుడైన బింబిసారునికి సంబంధం లేదు?
1. లిచ్ఛవీ 2. కోసల
3. మత్స 4. విదేహ

186. బుద్ధుని దర్శనం కోసం అజాతశత్రువు రాక ఏ స్థూపంలో చిత్రించారు?
1. సారనాథ్ 2. అమరావతి
3. మధుర 4. బార్హుత్

187. పాటలీపుత్ర నగరాన్ని నిర్మించిన హర్యాంక రాజు?
1. బింబిసారుడు 2. అజాతశత్రువు
3. ఉదయభద్రుడు 4. నాగదాసకుడు

188. కాలాశోకుడు ఎవరి కుమారుడు?
1. బింబిసారుడు 2. అశోకుడు
3. ముద్రకుడు 4. శిశునాగుడు

189. ప్రథమ భారత సామ్రాజ్యాన్ని నిర్మించినవారు?
1. హర్యాంకులు 2. శిశునాగులు
3. నందులు 4. శుంగులు

190. భారతదేశంపై మొదట దండెత్తి వచ్చినవారు?
1. పారశీకులు 2. శకులు
3. కుషాణులు 4. అరబ్బులు

191. పారశీకుల రాజధాని నగరం?
1. పెర్సిపోలిస్ 2. గాంధార
3. అలెగ్జాండ్రియా 4. హీరట్

192. అలెగ్జాండర్ ఓడించిన పారశీక చక్రవర్తి ఎవరు?
1. 2వ డేరియస్ 2. 4వ డేరియస్
3. 3వ డేరియస్ 4. క్సెర్ క్సెస్

193. అలెగ్జాండర్ దండయాత్ర వల్ల జరిగిన ముఖ్య ఫలితం ఏది?
1. గ్రీకు– భారతదేశాల మధ్య రాకపోకలు ఏర్పడ్డాయి
2. గ్రీకు– భారతదేశాల మధ్య వ్యాపారం క్షీణించింది
3. భారతదేశంలో గ్రీకు భాష అభివృద్ధి చెందింది
4. వాయవ్య భారతదేశంలో చిన్న చిన్న రాజ్యాలు విలీనమై రాజకీయ ఐక్యత ఏర్పడింది

194. ఏ సంవత్సరంలో అలెగ్జాండర్ పారశీక చక్రవర్తి మూడో డేరియస్ రాజధానియైన ''పెర్సిపోలిస్''ను దహనం చేశాడు?
1. క్రీ.శ 324 2. క్రీ.పూ 325
3. క్రీ.శ 300 4. క్రీ.పూ. 330

195. జీలం నది వద్ద జరిగిన యుద్ధంలో ఎవరు ప్రధాన శత్రువులు?
1. అలెగ్జాండర్– అంభి
2. అలెగ్జాండర్–పోరస్
3. అలెగ్జాండర్– సంజయ
4. అలెగ్జాండర్–డేరియస్ III

196. కింది వారిలో ఒకరు బుద్ధుని శిష్యుడు కాదు?
1. అమిత్రపురి 2. సారిపుత్త
3. ఆనందుడు 4. మొగ్గలన్న

197. ప్రసిద్ధ బౌద్ధ రచన 'అభిధమ్మ పీతకం'లో ఏ వివరాలు ఉంటాయి?
1. బుద్ధుని బాల్య జీవితం
2. బుద్ధుని వివాహ జీవితం
3. బుద్ధుని బోధనలు, తత్వం
4. బుద్ధుని శిష్యుల బోధనలు

198. మాధ్యమిక సిద్ధాంత స్థాపకుడైన ఆచార్య నాగార్జునుడు ఏ శాతవాహన రాజు సమకాలికుడు?
1. గౌతమీపుత్ర శాతకర్ణి
2. యజ్ఞశ్రీ గౌతమీపుత్ర
3. పులోమావి–1 4. పులోమావి–II

199. శూన్య పదాన్ని ప్రతిపాదించినవాడు?
1. మహావీరుడు 2. బుద్ధుడు
3. ఆచార్య నాగార్జునుడు
4. వసుమిత్రుడు

200. 'అభిధమ్మకోశం' అనే గ్రంథాన్ని రాసినవారు?
1. ఆచార్య నాగార్జునుడు
2. అశ్వఘోషుడు 3. వసుబంధుడు
4. జీవకుడు

201. అశోక చక్రవర్తి కాలం నాటి మౌర్య సామ్రాజ్యంలో రాష్ట్రాలను (ప్రావిన్సెస్) వాటి ముఖ్య పట్టణాలతో జతచేయండి?

ఎ. ఉత్తరాపథం 1. ఉజ్జయిని
బి. అవంతిరత్త 2. తక్షశిల
సి. దక్షిణాపథం 3. తోసలి
డి. కళింగ 4. సువర్ణగిరి

**సంకేతాలు**

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1. | 2 | 1 | 3 | 4 |
| 2. | 1 | 3 | 4 | 2 |
| 3. | 2 | 1 | 4 | 3 |
| 4. | 1 | 3 | 2 | 4 |

202. అశోకుడి శిలాశాసనాలకు మొదటిసారి అధ్యయనం చేసిన పండితుడు?
1. రాప్సన్ 2. జేమ్స్‌మిల్
3. జేమ్స్–కల్లిస్ 4. జేమ్స్ ప్రిన్సిప్

203. అశోకుడికి 'ప్రియదర్శి' అనే బిరుదు ఉందని తెలిపే బౌద్ధ రచన?
1. మహావంశం 2. బుద్ధ చరిత్రం
3. సారిపుత్ర ప్రకరణం
4. వినయపీటకం

204. తోప్రా (హర్యానా), మీరట్ (ఉత్తర ప్రదేశ్)ల్లోని అశోక చక్రవర్తి స్తంభ శాసనాలను ఏ ఢిల్లీ సుల్తాన్ ఢిల్లీకి తరలించాడు?
1. బాల్బన్ 2. అల్లాఉద్దీన్ ఖిల్జీ
3. మహ్మద్–బిన్–తుగ్లక్
4. ఫిరోజ్ షా తుగ్లక్

205. కౌశాంబిలోని అశోకస్తంభాన్ని అలహాబాద్‌కు తరలించిన మొఘల్ చక్రవర్తి?
1. బాబర్ 2. హుమాయున్
3. అక్బర్ 4. షాజహాన్

206. అశోకుని కాలంలో సౌరాష్ట్ర గవర్నర్ ఎవరు?
1. మీనాండర్ 2. తుషాస్ప
3. హెలియోడోరస్ 4. పైవేవీకావు



207. 'మస్కీ' రాతి శిలా శాసనం ప్రత్యేకత?
1. కళింగ యుద్ధ వివరణ
2. అశోకుడికి రాజ్యకాలం
3. అశోకుడి పట్టాభిషేకం
4. అశోకుడి పేరును తొలిసారి ప్రస్తావించిన శాసనం

208. కళింగ రాజ్యాన్ని అశోక చక్రవర్తి ఆక్రమించిన విధానం, దాని పరిణామాలు వివరించే శాసనాల సంఖ్య?
1. 3 2. 6 3. 9 4. 13

209. అశోకుడి శాసనాల్లోని లిపి?
1. బ్రాహ్మీ 2. సంస్కృతం
3. మాగధి 4. పారశీకం

210. అశోకుడితో సంబంధమున్న 'బబ్రూ' శాసనం ఏ వివరాలను తెలియజేస్తుంది?
1. అశోకుడి సింహాసనమధిష్టించే సంఘటన
2. కళింగ యుద్ధ ఫలితాలు
3. బౌద్ధ మతం పట్ల అశోకుడికి గల గౌరవం
4. అశోకుడి ధర్మ సూత్రాలు

211. ఏ శాసనం చంద్రగుప్తమౌర్యుని కాలంలో సౌరాష్ట్రంలో సుదర్శన సరోవరం నిర్మించినట్లు తెలుపుతుంది?
1. మస్కీ శాసనం 2. జునాగఢ్ శాసనం
3. ధౌళి శాసనం 4. ఎర్రగుడి శాసనం

212. ఆంధ్రప్రదేశ్‌లో అశోకుని శాసనం ఎక్కడ లభించింది?
1. ఎర్రగుడి 2. ధూళికట్ట
3. ఘంటసాల 4. గాజులమండ్యం

213. బౌద్ధ గ్రంథమైన 'మహావంశం' కథనం ప్రకారం చంద్రగుప్తమౌర్యుడు?
1. మురా– నందరాజుల సంతానం
2. కులహీనుడు
3. మయూర క్షత్రియ శాఖకు చెందినవాడు
4. మయూర పోషణమున్న ఒక క్షత్రియ తెగవాడు

214. బౌద్ధ రచనల ప్రకారం అశోకుని తల్లి పేరు?
1. కారువాకి 2. శిలజ
3. సుభద్రాంగి 4. పైవేవీకావు

215. అశోకుని ''సోహుగౌర్'' శాసనం ప్రాముఖ్యత?
1. పన్నుల రేటు వివరాలు
2. కరువుకాటకాల సందర్భంలో చేపట్టవలసిన సహాయక చర్యలు
3. శిక్షల అమలు పద్ధతి
4. రెవెన్యూ అధికారుల నియామకం వివరాలు

216. 'అర్థశాస్త్రం' కనుగొన్న సంవత్సరం, పండితుడు?
1. 1920–రామశాస్త్రి
2. 1924– శ్యామశాస్త్రి
3. 1919– వేదశాస్త్రి
4. 1923–నీలకంఠశాస్త్రి

217. అర్థశాస్త్రంలోని అధికరణలు, ప్రకరణల సంఖ్య?
1. 15 అధికరణలు, 180 ప్రకరణలు
2. 10 అధికరణలు, 180 ప్రకరణలు
3. 12 అధికరణలు, 150 ప్రకరణలు
4. 20 అధికరణలు, 200 ప్రకరణలు

218. మౌర్యుల చరిత్రను తెలుసుకోవడానికి ప్రధాన గ్రంథాల్లో ఒకటైన 'ముద్రారాక్షస నాటకం' ఏ శతాబ్దానికి చెందినది?
1. 2వ శతాబ్దం
2. 4వ శతాబ్దం
3. 3వ శతాబ్దం 4. 1వ శతాబ్దం

219. 'కథాసరిత్సాగరం' అనే రచన ఎవరి కృతి?
1. జయసింహుడు 2. కాళిదాసు
3. కౌటిల్యుడు 4. సోమదేవుడు

220. 'క్షేమేంద్రుని' రచన కింది వానిలో ఒకటి?
1. బృహత్ సంహిత 2. బృహత్ కథ
3. బృహత్కథామంజరి
4. బృహత్ మంజరి

221. మెగస్తనీస్ అనంతరం భారతదేశం వచ్చిన గ్రీకు రాయబారి?
1. డిమరోజ్ 2. పాట్రోకిల్స్
3. డిమైచస్ 4. అగ్రొనొమిస్

222. బిందుసారుని ఆస్థానంలో గ్రీకు రాయబారి?
1. డిమైచస్ 2. పాట్రోకిల్స్
3. త్రిమోస్తనిస్ 4. డయోనీషియస్

223. కింది గ్రీకు రచయిత వివరణ చంద్రగుప్త మౌర్యునికి గ్రీకులతో ఉన్న వైవాహిక సంబంధాన్ని తెలుపుతుంది?
1. టాలమీ 2. స్ట్రాబో
3. మెగస్తనీస్ 4. డియడోరస్

224. 'ఇపిటోమ్'అనే రచన ఎవరి సృష్టి?
1. స్ట్రాబో 2. టాలమీ
3. మెగస్తనీస్ 4. జస్టిస్

225. 'ఇపిటోమ్' గ్రంథంలో వివరించిన ప్రధాన అంశం?
1. చంద్రగుప్త మౌర్యుడు రాజుగా ఎదగడం
2. కళింగ యుద్ధ వర్ణన
3. అలెగ్జాండర్–పోరస్ మధ్య జరిగిన యుద్ధం
4. గ్రీకు సైన్యాల తిరోగమనం

226. తవ్వకాల్లో చంద్రగుప్త మౌర్యుని రాజ ప్రాసాదం బయల్పడిన ప్రదేశం?
1. దరియాగంజ్ 2. కుమారగిరి
3. బులందీబాగ్ 4. పావాపురి

227. 'పంచ్‌మార్క్' గల నాణేలను ఎవరు ముద్రించారు?
1. నందులు 2. హర్యాంకులు
3. మౌర్యులు 4. గుప్తులు

228. 'పంచ్‌మార్క్' నాణెం తయారీకి వాడిన లోహం?
1. బంగారం 2. వెండి
2. ఇత్తడి 4. ప్లాటినం

229. నంద రాజుల్లో మొదటివాడు?
1. మహాపద్మ నందుడు
2. త్రి నందుడు
3. వీర నందుడు 4. ధన నందుడు

230. క్రీ.శ. 323లో బాబిలోనియాలో జరిగిన సంఘటన?
1. అలెగ్జాండర్ బాబిలోనియాలో ప్రవేశం
2. అలెగ్జాండర్ బాబిలోనియాలో చనిపోవడం
3. అలెగ్జాండర్ బాబిలోనియాలో ఉండగా స్వదేశం తిరిగిపోవాలని నిర్ణయం తీసుకోవడం 4. పైవేవీ కావు

231. అశోకుని అన్న సుసీముడు ఏ ప్రాంతం వైస్రాయ్‌గా పని చేశాడు?
1. ఉజ్జయిని 2. తక్షశిల
3. గాంధార 4. సోపార

232. గిర్నార్ శిలా శాసనం (క్రీ.శ. 150) ప్రకారం పుష్యగుప్తుడు చంద్రగుప్తమౌర్యుని...?
1. ఉన్నతాధికారి
2. ప్రధాన న్యాయాధిపతి
3. సౌరాష్ట్ర వైస్రాయ్
4. తక్షశిల వైస్రాయ్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 178. 4 | 179. 1 | 180. 2 | 181. 4 |
| 182. 4 | 183. 2 | 184. 1 | 185. 3 |
| 186. 4 | 187. 2 | 188. 4 | 189. 3 |
| 190. 1 | 191. 1 | 192. 3 | 193. 4 |
| 194. 4 | 195. 2 | 196. 1 | 197. 3 |
| 198. 2 | 199. 3 | 200. 3 | 201. 3 |
| 202. 4 | 203. 1 | 204. 4 | 205. 3 |
| 206. 2 | 207. 4 | 208. 4 | 209. 1 |
| 210. 3 | 211. 2 | 212. 1 | 213. 3 |
| 214. 3 | 215. 2 | 216. 2 | 217. 1 |
| 218. 2 | 219. 4 | 220. 3 | 221. 3 |
| 222. 1 | 223. 2 | 224. 4 | 225. 1 |
| 226. 3 | 227. 3 | 228. 2 | 229. 1 |
| 230. 2 | 231. 2 | 232. 3 | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో..